'డెయిరీ'లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం, నవంబర్ 6: ఇందిరా మహిళా డెయిరీలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజతో కలిసి మధిర నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన ఇందిర డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాలు, కొత్త యూనిట్ల ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ గ్రామాల్లో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలో ముందుగా నిర్ధారించాలని, పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటూ.. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి ఉన్న గ్రామాల్లో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మధిర పరిధిలో ఏర్పాటు చేసే బీఎంసీ పాయింట్లకు గ్రామాల నుంచి ఇక్కడికి పాలు తరలించే రూట్ రేషనలైజేషన్ చేయాలన్నారు. పాల ఉత్పత్తి కోసం డిసెంబర్‌లోపు 500 గేదెలు కొనుగోలు చేసి 250 యూనిట్లు గ్రౌండింగ్ చేయాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమ అమలు కోసం స్వశక్తి సమావేశాలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. కూసుమంచి మండలంలో 300లకు పైగా గ్రూపులకు గ్రౌండింగ్ జరగకపోవడానికి గల కారణాలపై కలెక్టర్ ఆరా తీశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సన్యాసయ్య, డీఆర్‌డీఏ డీపీఎంలు, ఏపీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆళ్వారుల ప్రవచనాలు

ఖమ్మం, నవంబర్ 6 : శ్రీ వైష్ణవ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8, 9, 10వ తేదీల్లో ఖమ్మం నగరంలోని ఎన్ఎస్‌పీ క్యాంప్‌లో గల శ్రీ సీతారా మాంజనేయస్వామి ఆలయంలో ద్వాదశి సూరి(ఆళ్వారుల) వైభవ ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంఘ సలహాదారు, కార్యక్రమ నిర్వాహకులు, వేద వదాని, శ్రీ పాంచరాత్రాగమ శాస్త్ర విద్వన్మణి కండ్లకుంట కోదండరామచార్యులు తెలిపారు. బుధవారం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట, సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు వివిధ అంశాలపై ప్రవచనాలు ఉంటాయన్నారు.

కొణిజర్ల పోలీస్‌స్టేషన్ సందర్శన

కొణిజర్ల, నవంబర్ 6: కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు బుధవారం సందర్శించారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిశీలించారు. శాంతిభద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్‌స్టేషన్‌లో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా ఉంచాలని, అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై సూరజ్, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ మోసాలకు గురి కావొద్దు: మధిర ఎస్సై

మధిర, నవంబర్ 6: మధిర ప్రలజు సైబర్ నేరాల గురించి అవగాహన పెంచుకోవాలని, అలాంటి మోసాలకు గురి కావొద్దని మధిర పట్టణ ఎస్సై ఎన్.సంధ్య సూచించారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలను ఎవరికీ తెలియజయవద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండేందుకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అంబారుపేట ట్యాంక్‌బండ్ వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ మోసాలకు గురైతే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: సీఐ

ఖమ్మం రూరల్, నవంబర్ 6: మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని షీటీం సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని కోదాడ క్రాస్‌రోడ్డు వద్దనున్న సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆకతాయిల వల్లగానీ, మరే విధంగా గానీ మహిళలు, యువతులు, బాలికలు వేధింపులకు గురైతే వెంటనే షీటీమ్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 87126 59222 లేదా డయల్ 100ను సంప్రదించాలని సచించారు. కళాశాల ప్రిన్సిపాల్, షీ టీమ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలి

మామిళ్లగూడెం, నవంబర్ 6 : ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేసి సహాయం పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత అక్టోబర్‌లో 4,481 కాల్స్ వచ్చాయని వాటిలో 74 ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామన్నారు. వాటిలో మహిళలపై వేధింపులు-1, దొంగతనాలు-4, సాధారణ ఘాతుకాలు-24, యాక్సిడెంట్లు-12, అనుమానాస్పద మరణాలు-10, ఇతర కేసులు-23 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. కొంతమందికి డయల్ వంద నెంబర్ పట్ల అవగాహన లేకపోవడంతో ఫేక్ కాల్స్ చేస్తున్నారని ఇలా చేయకూడదని సూచించారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే డయల్ వందను వినియోగించుకోవాలని తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED HELPERS

★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

PLOT FOR SALE

★ గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

CHANGE OF NAME

★ I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

'సమగ్ర సర్వే'కు ప్రజలు సహకరించాలి

- రేపటిలోగా హౌస్ లిస్టింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేయాలి
- ఖమ్మం రూరల్ మండల పర్యటనలో ఖమ్మం కలెక్టర్
- ముదిగొండలో డెయిరీ స్థలం, గ్రంథాలయం పరిశీలన
- మధిర, బోనకల్లు సర్వేను పర్యవేక్షించిన అధికారులు

ఖమ్మం రూరల్: కాలనీవాసులతో మాట్లాడుతున్న కలెక్టర్, ముదిగొండ: మాట్లాడుతున్న కలెక్టర్

ఖమ్మం రూరల్/ ముదిగొండ/ మధిర/ మధిర రూరల్/ కూసుమంచి, నవంబర్ 6: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు. సిబ్బందికి అందుబాటులో ఉండి వివరాలు అందించాలని సూచించారు. ఈ సర్వేపై అపోహలేమీ వద్దని, పథకాలు రద్దవుతాయనే ప్రచారం నమ్మవద్దని సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించిన ఆయన.. పెద్దతండా పంచాయతీలో నిర్వహిస్తున్న సర్వే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 8లోగా వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాలని సూచించారు. ప్రతి కుటుంబం నుంచీ వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఏరోజు ఏ ప్రాంతంలో సర్వే చేస్తారన్న అంశంపై అక్కడి ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వరద బాధితులు కలెక్టర్‌ను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. తాము పూర్తిగా నష్టపోయామని, ఇంకా పరిహారం అందలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ.. పరిహారం అందని కుటుంబాల వారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే అధికారులతో మరోసారి విచారణ చేయించి అర్హులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారులు నూరోద్దీన్, కమార్, సాలెహా తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని అందుబాటులో ఉంచాలి: కలెక్టర్

విద్యార్థులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతకు లైబ్రరీని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్ సూచించారు. ముదిగొండలో బుధవారం పర్యటించిన ఆయన.. ఇందిరా డెయిరీ స్థలాన్ని, స్థానిక లైబ్రరీని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పాడిపశువుల పంపిణీకి లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. అలాగే, లైబ్రరీని ప్రతి రోజూ తెరిచి ఉంచాలని ఆదేశించారు. గ్రంథాలయ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అధికారులు విజయ లక్ష్మి, శ్రీధర్‌స్వామి, సనీతా ఎలిజిబెత్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను బాధ్యతగా నిర్వహించాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బాధ్యతగా నిర్వహించాలని బోనకల్లు మండల స్పెషల్ ఆఫీసర్ విజయ భాస్కర్‌రెడ్డి సూచించారు. ఆ మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో బుధశారం పర్యటించిన ఆయన.. సర్వే స్టిక్కర్లను పరిశీలించి మాట్లాడారు. సర్వేలో కుటుంబ సమాచారాన్ని సేకరిస్తామని యజమానులకు తెలియజేయాలని సూచించారు. అధికారులు అనిశెట్టి పున్నంచందర్, రురావత్ రమాదేవి, దామాల పుల్లయ్య, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. మధిర పట్టణంలో చేపట్టిన సర్వేను మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లతా జయాకర్ బుధశారం ప్రారంభించారు. మధిర మండలం దెందుకూరులో చేపట్టిన సర్వే ను తహసీల్దార్ రాంబాబు పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు శీలం విద్యాలత, ఇక్బాల్, ఎర్రగుంట లక్ష్మి, మల్లాది వాసు, సంపత్‌కుమార్, ఉదయ్‌కుమార్, బీ.వెంకటేశ్వర్లు, టీవీఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు. కూసుమంచి మండలం కిష్టాపురంలో చేపట్టిన సర్వేను ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు.

కార్పొరేషన్ పరిధిలో కుటుంబ సర్వేకు ఏర్పాట్లు పూర్తి

- 965మంది ఎన్యూమరేటర్ల నియామకం
- 9వ తేదీలోపు ఇంటింటికీ స్టిక్కర్, ఆ తరువాత సర్వే
- అదనపు కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజ

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం, నవంబర్ 6 : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్‌లలో అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, నిర్దేశించిన సమయంలోగా సర్వేను పూర్తి చేస్తామని ఖమ్మం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు. బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 1 లక్షా 45 వేల ఇండ్లు ఉన్నాయని, సర్వే తర్వాత ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేషన్ బ్లాకుగా నిర్ధారించామన్నారు. 60 డివిజన్‌లలో మొత్తం 965 ఈబీలు ఏర్పాటు చేసి 965 మంది ఎన్యూమరేటర్లను నియమించామన్నారు. అదేవిధంగా 26మంది సూపర్‌వైజర్‌లు, 14 మంది ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. ఎన్యూమరేటర్‌లుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌వోలు, ఆశా కార్యకర్తలు, ఆర్‌పీలను కూడా నియమించామని, వారికి అన్నివిధాల ఆయా డివిజన్‌లో శానిటేషన్ సిబ్బంది, బిల్ కలెక్టర్లు సహకారం అందిస్తారన్నారు. ప్రతి డివిజన్‌కు 2 టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు కార్పొరేషన్ పరిధిలోని అన్ని గృహాలకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పూర్తి చేస్తామని, ఆ తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు సర్వేను ప్రారంభిస్తామన్నారు. ఎన్యుమరేటర్లకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపుకార్డులు ఇస్తుందన్నారు. నవంబర్ 30లోగా సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరికైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1077కు ఫోన్ చేసి వివరాలు తెలపవచ్చునన్నారు. ఎన్యుమరేటర్లుగా ఆర్‌పీలు 157, మెప్మా నుంచి 210, ఉపాధ్యాయులు 307, అంగన్‌వాటీ టీచర్లు 207, ఆశా కార్యకర్తలు 84మందిని నియమించామని తెలిపారు. ఎన్యుమరేటర్లకు అందించే కిట్ బ్యాగ్‌లను అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా ప్రదర్శించారు.

'ఇందిరమ్మ కమిటీల్లో అఖిలపక్ష నేతలు ఉండాలి'

ముదిగొండ, నవంబర్ 6: ఇందిరమ్మ ఇళ్ల కమిటీల్లో అఖిలపక్ష సభ్యులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముదిగొండ తహసీల్దార్ కార్యాలయ అధికారులకు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అఖిలపక్ష సభ్యులు ఉంటేనే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. నాయకులు బట్టు పురుషోత్తం, వాసిరెడ్డి వరప్రసాద్, మంకెన దామోదర్ పాల్గొన్నారు.

నాణ్యమైన పంటతోనే మద్దతు ధర: ఏడీఏ

ఖమ్మం రూరల్, నవంబర్ 6: రైతులు నాణ్యమైన పత్తి పంటను సీసీఐ కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కూసుమంచి ఏడీఏ సరిత సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించిన ఆమె.. తొలుత తెల్దారుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. అనంతరం పొన్నెకల్ జీఆర్ఆర్ జిన్నింగ్ మిల్లును సందర్శించారు. కార్యక్రమంలో అధికారులు ఉమా నగేశ్, అరుణ, ఆదర్శ్, వంశీ, హిమబిందు, నజ్మాకౌసర్, ఉపేందర్ పాల్గొన్నారు.

కూచిపూడిలో మాన్వి ప్రతిభ

రఘునాథపాలెం, నవంబర్ 6 : మలేషియాలో జరిగిన అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవంలో ఖమ్మం నగరం మమత డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు కుమార్తె గుత్తికొండ మాన్వి అద్భుత ప్రదర్శనతో సత్తా చాటింది. మలేషియా అంతర్జాతీయ ఉత్సవం-2024 ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు కౌలాలంపూర్ నగరంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ కల్చరల్ సెంటర్‌లో జరిగింది. ఇందులో పాల్గొన్న మాన్వి కూచిపూడి నృత్యంలో సభికుల ప్రశంసలు అందుకుంది. సంస్థ డైరెక్టర్ నేజాతీ సుభాష్ చంద్రబోస్ జ్ఞాపికను అందజేశారు. తల్లిదండ్రులు డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ అనితారావు సంతోషం వ్యక్తం చేశారు.

అపరిచితుల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్

మాట్లాడుతున్న సైబర్ క్రైం ఏసీపీ ఫణిందర్

మామిళ్లగూడెం, నవంబర్ 6: అపరిచితుల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం ఏసీపీ ఫణిందర్ అన్నారు. సైబర్ నేరాలపై సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించేందుకు ఖమ్మం నగరంలో రిటైర్ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ 'పెట్టుబడులు - అధిక లాభాలు' పేరుతో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దన్నారు. ఇటీవల నకిలీ యూఆర్ఎల్ డిజిటల్ అరెస్టు, ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్, కొరియర్ స్కామ్, పేరిట పలు సందర్భాల్లో వృద్ధులు మోసపోతున్నట్లు పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు అప్లికేషన్లు, మెసేజ్‌లను నమ్మకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైతే 1930 కాల్ చేయడం లేదా cybercrime.gov.inలో రిపోర్టు చేయాలని తెలిపారు. పార్ట్ టైమ్ జాబ్స్, టాస్క్‌లు పూర్తిచేస్తే డబ్బులు వస్తాయని, ట్రేడింగ్ ద్వారా ఆర్థిక లాభాలు, తదితర మెసేజ్‌లను నమ్మరాదని తెలిపారు. అపరిచిత ఫోన్‌కాల్స్, పిన్‌నెంబర్లు, ఓటీపీలు, సోషల్ మీడియాకు స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకోవాలని సూచించారు.

వేగంగా జర్నలిస్టుల ఇళ్లస్థలాల ప్రక్రియ

సమావేశంలో మాట్లాడుతున్న కనకం సైదులు

మామిళ్లగూడెం, నవంబర్ 6 : ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు దక్కే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటీ, మూడు జర్నలిస్టు సంఘాల ఉమ్మడి సమావేశంలో తీర్మానం చేశారు. బుధవారం నగరంలోని జడ్పీ అతిథిగృహంలో జరిగిన స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటీ, రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త సమావేశం నిర్ణయించింది. జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ చైర్మన్ కనకం సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండల్‌రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ ద్వారా వీలైనంత తొందరగా అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం, ప్రభుత్వం కేటాయించిన స్థలానికి నగదు జమ అంశంపై చర్చించారు. అర్హులకు సభ్యత్వాలను ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు, టీయూడబ్ల్యూజే ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు నర్వనేని వెంకట్రావు, టీజేఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సొసైటీ బాధ్యులు పాల్గొన్నారు.

అంజమ్మ మృతికి సంద్ర సంతాపం

సత్తుపల్లిటౌన్, నవంబర్ 6: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు వినుకొండ వెంకటేశ్వరరావు మాతృమూర్తి వినుకొండ అంజమ్మ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య ఫోన్‌లో వెంకటేశ్వరరావును పరామర్శించి సంతాపం తెలిపారు.

వరద బాధితులకు టెస్కాబ్ భారీ విరాళం

సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కును అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్లు

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 6: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన బాధితులకు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్(టెస్కాబ్) భారీ విరాళం అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల పరిధిలోని ఉద్యోగుల నుంచి సేకరించిన రూ.1,51,01,116 చెక్కును రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి హైదరబాద్‌లోని సీఎం నివాసంలో టెస్కాబ్ చైర్మన్ ఎం.రవీందర్‌రావు, వైస్ చైర్మన్ కే సత్తయ్య అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఆయా జిల్లాల డీసీసీబీ చైర్మన్లు, టీసీసీబీఈఏ ఉద్యోగుల సంఘం నాయకులు కనకం జనార్దన్, పాశం నాగేందర్ పాల్గొన్నారు.

కేజీబీవీలో సిబ్బంది నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం రూరల్, నవంబర్ 6: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలోని 375 మంది విద్యార్థినులకు వంట చేసేందుకు అసిస్టెంట్ కుక్‌తోపాటు స్రావెంజర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. ఏడో తరగతి ఉత్తీర్ణత, 45 ఏళ్ల లోపు వయసు ఉన్నవారు అర్హులని అన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 15లోపు ఎమ్మార్సీలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించండి

ఖమ్మం మేయర్ నీరజ

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నీరజ

ఖమ్మం, నవంబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి కార్పొరేటర్ సహకరించాలని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కోరారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 6 నుంచి 30వ తేదీ వరకు సర్వే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. డివిజన్‌ల వారీగా ఎన్యుమరేటర్లను నియమించామని, వారి వివరాలను కార్పొరేటర్లకు అందిస్తున్నామని అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్‌లో పాత ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీకి ఉద్యానవనశాఖ అధికారి

ఖమ్మం కార్పొరేషన్ ఉద్యానవనశాఖ అధికారిగా రాధిక బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మేయర్ నీరజను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను బహూకరించారు.

డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 6 : డీఎస్సీ 2008 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన బుధవారం ఖమ్మం నగరంలోని డైట్ కళాశాలలో నిర్వహించారు. మైదాన, ఏజెన్సీ ప్రాంత అభ్యర్థులకు ప్రత్యేకంగా కౌంటర్స్ ఏర్పాటు చేసి ప్రక్రియను పరిశీలించారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన 215 మందికి 14మంది హాజరుకాగా, మైదాన ప్రాంతానికి చెందిన 128 మందిలో 54 మంది హాజరయ్యారు. ట్రైబల్ పరిధిలో 67మందికి 46 మంది హాజరయ్యారు. సర్టిఫికెట్ల పరిశీలనను డీఈవో సోమశేఖరశర్మ, ఐటీడీఏ అధికారులు నారాయణరెడ్డి, జహీరుద్దీన్, సూపరింటెండెంట్ చావా శ్రీను, కార్యాలయ సిబ్బంది ఎం.దేవేందర్, ఎర్రమల్ల శ్రీనివాసరావు, కేవీ మాధవరావు, రాంబాబు, కేవీ రామారావు, జరీనా, అనిత, ప్రధానోపాధ్యాయులు రమేష్, మార్క్ నారాయణ రావు, అజిత, శివకుమారి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు..

ఏజెన్సీ డీఎస్సీ 2008 జాబితాలో డ్యూయల్ పోస్టులను తొలగించకుండా తుది జాబితా తయారుచేసి సర్టిఫికెట్ల పరిశీలన చేస్తూన్నారని కలెక్టర్‌కి టీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ ఫిర్యాదు చేశారు. డ్యూయల్ పోస్టులో ఎంపికైన అభ్యర్థులను తొలగించి అన్ సక్సెస్ అభ్యర్థులకు న్యా